
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కర్నూలు | నంద్యాల
మంగళవారం | 21 జనవరి 2025 | పేజీలు 8


# కర్నూలు జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్

● ఎస్పీ బిందుమాధవ్ కాకినాడకు బదిలీ


బదిలీ అయిన ఎస్పీ బిందుమాధవ్


నియమితులైన ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఐపి ఎస్‌ల బదిలీల్లో భాగంగా 27 మంది ఐపీఎస్ అధికారులను జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రెటరీ ఆదేశాల మేరకు సోమవారం బదిలీ చేయగా కర్నూలు జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్‌ను నియమించారు.కర్నూలు జిల్లా ఎస్పీగా నియమితులైన విక్రాంత్ పాటిల్ ప్రస్తుతం కాకినాడ జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. ఇయన 2012 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన వారు.గతంలో ఇయన రాష్ట్రంలోని పలు జిల్లాలలో విధులు నిర్వహించి ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సాధారణ బదిల్లో భాగంగా కాకినాడ నుండి కర్నూలుకు బదిలీ అయ్యారు.అలాగే నూతనంగా నియమితులైన ఎస్పీ విక్రాంత్ పాటిల్ మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కారం పై

# దృష్టి పెట్టండి

● నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా


సమస్యలను వింటున్న కలెక్టర్ రాజకుమారి

## ప్రజా సమస్యల అర్జీలకు

# నాణ్యమైన పరిష్కారం చూపాలి

● కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** పీజీఆర్ఎస్ అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. అర్జీలను నాణ్యంగా పరిష్కరిస్తున్నారా లేదా ఆయా శాఖల అధికారులు అడిట్ చేయాలన్నారు. పీజీఆర్ఎస్ లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని ఎటు టువ్యూ ఆప్షన్‌లో మిగతా 2లో


అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

## ఉపాధి కై

# వ్యవసాయ కూలీలు సుగ్గిబాట

- ఉపాధి కల్పిస్తామంటున్న అధికారులు
- అధికారుల మాటలు పట్టించుకోకుండా వలసలు వెళ్లుతున్న వ్యవసాయ కూలీలు


సుగ్గిబాట పడుతున్న వ్యవసాయ కూలీలు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్ ముగిసింది. వ్యవసాయ కూలీలకు చేతి నిండా పనులు లేకపోవడంతో పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారు.ఖరీఫ్ సీజన్ ముగియడంతో వ్యవసాయ కూలీలకు చేతినిండా పనులు దొరకడం లేదు.. ఒక వేళ పనులు దొరికిన కూలీలకు దినసరి కూలీ ఒకొక్కరికి కూలీ రూ.200ల నుంచి రూ.300 లు లోపే కూలీలు ఇస్తానంటున్నారు. దీంతో ఇప్పటికే మండలంలో పీకల బెట్టా.గవిగట్టు.చిన్నతుంభళం. బసలదోడ్డి. కంభళదహాల్. కంభళదిన్నె. జాలవాడీ. హెచ్ మురువణీ. నౌలకల్ పెద్దకడుబూరు. చిన్నకడుబూరు. రంగాపురం. తారాపురం.కల్లుకుంట తదితర గ్రామాల్లో వందలాది కుటుంబాలు గుంటూరు. తెలంగాణ. హైదరాబాద్. బెంగళూరు. వంటి పట్టణాలకు వలస బాట పట్టారు. మరికొంత మంది కూలీలు మిరపకాయ. పత్తి తీయడానికి గుంటూరు. విజయవాడ. అమరావతి వంటి పట్టణాలకు సుగ్గిబాట పెట్టినట్లు సమాచారం. పలువురు వ్యవసాయ కూలీలను వివరాలు అడగగా పనులు లేకపోవడంతో చాలి చాలని కూలీలతో తమ పిల్లలను ఎలా చదివించాలి, కుటుంబాలను ఏ విధంగా మిగతా 2లో

## శ్రీశైలంలో ఆది దంపతులకు

# వైభవంగా వెండి రథోత్సవం


శ్రీస్వామి అమ్మ వార్లకు వెండి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు సాయంత్రం వెండి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు.అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఆశీనులను చేసి, మిగతా 2లో

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

➲ రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం నాడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన సమస్యలపై అర్జీలను స్వీకరించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు చెందిన మహిళలు బాలన్న, లక్ష్మిదేవీలకు చెందిన వ్యవసాయ భూములను ఆన్‌లైన్‌లో మిగతా 2లో


సమస్యలను తెలుసుకుంటున్న మంత్రి బి.సి

సూర్య
మంగళవారం | 21 జనవరి 2025

# కర్నూలు జిల్లా ఎస్పీగా విక్రాంత్ పాటిల్

(మొదటి పేజీ తరువాయి)



ఏపీఎస్పీ కమాండెంట్‌గా నియమితులైన దీపికా పాటిల్

సతీమణి దీపికా పాటిల్ కర్నూలు ఏపీఎస్పీ కమాండెంట్‌గా నియమితులైయ్యారు. ఇమె గతంలో కర్నూలు అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహించారు.భార్య భర్తలు ఇద్దరు ఐపిఎస్ అధికారులుగా ఒకే జిల్లాకు బదిలీ కావడం గమనార్హం.కర్నూలు జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న జి.బిందుమాధవ్‌ను కాకినాడ జిల్లా ఎస్పీగా బదిలీ చేశారు.కర్నూలు జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించి బదిలీ అయిన బిందుమాధవ్ గత సంవత్సరం జూలై నెలలో కర్నూలు జిల్లా ఎస్పీగా బదిలీ అయి ఆరు నెలల కాలంలోనే బదిలీ కావడం గమనార్హం.ఇప్పటి వరకు కర్నూలు ఉమ్మడి జిల్లాలో పని చేసిన ఏ ఒక్క ఎస్పీ కూడా బదిలీ అయిన అతి తక్కువ కాలంలో బదిలీ అయిన దాఖలాలు లేవు.ఇయన నియమితైన ఆరు నెలల కాలంలోనే బదిలీ కావడంతో ఈ విషయం ప్రజల్లో,పోలీస్ శాఖలో చర్చనీయాంశంగా మారింది.వీరు వెంటనే తమకు కేటాయించిన చోట్ల విధులకు హాజరుకావాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ అయ్యాయి.కర్నూలు జిల్లా ఎస్పీగా బదిలీ అయిన విక్రాంత్ పాటిల్ విధులకు హాజరు అవుతారని సమాచారం.

## ప్రజా సమస్యల అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

అర్జీలు పెండింగ్‌లో ఉండకూడదన్నారు. వచ్చిన అర్జీలను గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. సీఎంఓ ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండకూడదన్నారు. పుచ్చకాయలమాడ గ్రామ సభలో వచ్చిన అర్జీల పరిష్కారంపై నివేదిక ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ బి.నవ్య, ఇన్‌చార్జి డీఆర్‌వో వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారంనాడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన సమస్యలపై అర్జీలను స్వీకరించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు చెందిన మహిళలు బాలన్న, లక్ష్మిదేవీలకు చెందిన వ్యవసాయ భూములను ఆన్‌లైన్‌లో రెవెన్యూ రికార్డుల నుంచి తొలగించడంపై మంత్రి దృష్టికి తీసుకురాగా కర్నూలు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరించవలసినదిగా ఆదేశించారు. తిరుపతి అర్బన్ రెవెన్యూ మండలం మంగళం రెవెన్యూ గ్రామంలో ఎ. స్యామలాదేవికి చెందిన స్థలంలో ప్రహరీ గోడను వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనుచరులు దౌర్జన్యంగా ధ్వంసం చేయగా బాధితుడు కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్న తరువాత కూడా వారి ఆగడాలు ఆపకపోవడంతో బాధితుడు సమస్యను మంత్రి దృష్టికి తీసుకురాగా తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి దౌర్జన్యాలకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయవలసినదిగా దేశించారు. ఇవే కాక రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విని ఆయా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి ఛైర్మెన్ షరీఫ్, వెలమ కార్పోరేషన్ ఛైర్మెన్ పి.వి.వి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మీదివేములలో భూముల రీ సర్వే ప్రారంభం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మీది వేముల గ్రామంలో భూములకు రీ సర్వే సోమవారం ప్రారంభమైందని మండల తహసిల్దార్ విద్యాసాగర్ తెలిపారు. రీసర్వే డిప్యూటీ తాహసీల్దార్ షర్మిలారెడ్డి, మండల సర్వే శంకర్ మాణిక్యం, వీఆర్వో సుమన ఆధ్వర్యంలో రీ సర్వే రెండు నాలుగు ఐదు 19 సర్వే నెంబర్లలో సర్వే చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక యంత్రాలతో సర్వే జరుగుతుందని భూముల సరిహద్దులను కొలుస్తున్నామని ఈ అవకాశాన్ని రైతులకు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాలకు చెందిన వీఆర్వోలు , గ్రామ రెవెన్యూ సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన విలేజ్ సర్వేర్లు, పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయతో వ్యవసాయం ఎంతో మేలు



**పాములపాడు మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తుల ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఎంపీడీవో చంద్రశేఖర్ వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డి లు అన్నారు సోమవారం మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో పకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పకృతి వ్యవసాయ పద్ధతులతో ఆకుకూరలు కూరగాయలు పండించి ప్రజల ఆరోగ్యంతో పాటు రైతులు మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ విమలమ్మ, నాగన్న, చక్రవర్తి నాయక్, పుష్పలత, అలిమ్ సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కై వ్యవసాయ కూలీలు సుగ్గిబాట

(మొదటి పేజీ తరువాయి)



అంటున్నారు. పండిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.చేసిన అప్పులను తీర్చలేక పోతున్నామని. అలాగే పండగ పబ్బాలు. దేవర్లు తిరునాళ్లు. సంక్రాంతి పండుగలకు మొత్తం ఖర్చులు విపరీతంగా పెరిగాయని, పండుగలకు ఖర్చులు చేయడం వల్ల తమవద్ద చిల్లిగవ్వ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కూడా ఉన్న గ్రామాల్లో ఏలాంటి పనులుకూడా చేపట్టిన దాఖలాలు లేవన్నారు. దీంతో తమ కుటుంబాలను పోషించి కొనెందుకు ఇళ్లుకు తాళాలు వేసి మూటముల్లేలుసర్దుకోని పిల్లాపాపలతో వలస బండి ఎక్కడం తప్పడం లేదంటున్నారు. సోమవారం వివిధ గ్రామాలలో కూలీలు వలస వెళ్తున్నారని సమాచారం అందుకున్న ఎంపిడిఓ జయరాముడు. ఎన్ ఆర్ ఈజిఎస్ ఎపిఓ ఖాదర్ బాషా. సిబ్బంది కూడా అయా గ్రామాలకు వెళ్లి కూలీలతో సమావేశపరిచి మీ గ్రామంలోనే ఉపాధి పనులు కల్పిస్తాం. వలసలు వెళ్ళోద్దని ఇక్కడ పనులు చేయండి అంటూ నచ్చచెబుతున్నా కూలీలు మాత్రం అధికారులు మాటలు పెడచెవిని పెడుతూ రాత్రికి రాత్రే సూదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని అధికారులు తెల్పుతున్నారు.దీంతో అధికారులు కూడా చేసేది ఏమి లేక చేతులెత్తేస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి వలసలు నివారించేందుకు గ్రామాలలో ఉపాధి పనులు కల్పించాలని పలువురు వ్యవసాయ కూలీలు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంఇ వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అధికారి తన లాగిన్‌లో ఉన్న అర్జీలను అదేరోజు చూసి సమస్య పరిష్కరించడమా లేక సంబంధిత శాఖకు పంపడమా చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ మాట్లాడుతూ రీ సర్వే గ్రామ సభలు, రెవెన్యూ సదస్సులు ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పిజిఆర్ఎస్ పోర్టల్‌లో నమోదు చేయడంతో పాటు తక్షణమే పూర్తి చేయాలన్నారు. ఇంకా 152 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

## శ్రీశైలంలో ఆది దంపతులకు వైభవంగా వెండి రథోత్సవం

(మొదటి పేజీ తరువాయి)



ఆలయ క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు

అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అధికారులు,అర్చక స్వాములు పాల్గొన్నారు.

**మల్లన్న సన్నిధిలో భక్తుల రద్దీ :** నంద్యాల జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైల క్షేత్రానికి భక్తులు పోటెత్తారు.పరమశివుడికి అత్యంత ప్రీతికరమైన సోమవారం కావడంతో తెలుగు రాష్ట్రాల తోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ముందుగా పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయ క్యూలైన్లలో బారులు తీరారు. దీంతో ఆలయ క్యూలైన్లన్నీ భక్తులతో కిక్కిరిసాయి.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో ఏం.శ్రీనివాసరావు ప్రత్యేక చర్యలు చేపట్టారు.




సాంస్కృతిక కార్యక్రమం జరుగుతున్న దృశ్యం

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :**

ధర్మపథంలో భాగంగా శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరిస్తున్నాయి.నిత్య కళారాధన వేదిక వద్ద మొదటి కార్యక్రమంలో భాగంగా విభూది లోవరాజు బృందం(రాజమండ్రి)వారి భక్తమార్కండేయ అనే అంశంపై బుర్రకథ కార్యక్రమం,అలాగే రెండవ కార్యక్రమములో భాగంగా స్పందన డాన్సు అకాడమీ, రంగారెడ్డి వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఆకట్టుకుంది.నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ,సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం,భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.శ్రీ స్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని,ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణకై దేవస్థానం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

## నంది బాలోత్సవాన్ని విజయవంతం చేయండి

**– ఈ నెల 22, 23 నంద్యాలలో బాలోత్సవాలు**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 22, 23 తేదీల్లో నంద్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో జరుగనున్న నంది బాలోత్సవాలను విజయవంతం చేయాలని నంది విజ్ఞాన కేంద్రం కన్వీనర్ రామరాజు ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి మౌలాలి, ఉపాధ్యక్షులు ఎంఆర్ నాయక్‌లు తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఓఎస్ హోమ్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పిల్లల్లో సృజనాత్మకతను, నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం సమాజం పట్ల పిల్లల్లో అవగాహన పెంచడం కోసం ప్రతి ఏటా బాలోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జీవితానికి చదువు చాలా ముఖ్యమన్నారు. పిల్లలు ఒత్తిడి లేకుండా ఇష్టపడి చదివే వాతావరణం కావాలన్నారు. అభిరుచులకు ఆసక్తులను, సృజనను, జ్ఞానత్రులను ప్రోత్సహించే పరిస్థితులు ఉండాలన్నారు. కులమల తారతమ్యాలు సమసిపోవాలని, పిల్లల్లో తామంతా ఒక్కటే భానని రావాలన్నారు. బాలోత్సవంలో ద్వితీయ పిల్లల పండుగా 16 అకాడమి, 9 సాంస్కృతిక విభాగంలో 45 రకాల పోటీలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, మున్సిపల్, ప్రైవేట్, ఎయిడెడ్,కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారన్నారు. ముందుగా విద్యార్థి పేర్లు, కళాశాల పేరు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ఫరూక్, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, కలెక్టర్ గణియా రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, డిఇఓ జనార్ధన్‌రెడ్డి, కమిషనర్ నిరంజన్‌రెడ్డిలు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాసులు, శివ, వీరశైన తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమ పేరుతో విద్యార్థినిపై లైంగిక దాడి

## – పెళ్ళి చేసుకుంటానని లెక్చరర్ మోసం
## – న్యాయం కోరుతూ, సబ్ కలెక్టర్‌ను ఆశ్రయించిన బాలిక



కాలేజీ లెక్చరర్

**ఆదోని, మేజర్‌న్యూస్ :** కాలేజీలో పాఠాలు చెప్పాల్సిన లెక్షరర్ విద్యార్థినీకి ప్రేమ పాఠాలు చెప్పి లైంగికంగా దాడి చేసినఘటన ఆదోనిలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకెళ్తే ఇలా ఉన్నాయి. కౌతాళం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2021లో ఇంటర్ ఫస్టీయర్ చదువుతున్న విద్యార్థీనిని అదే కాలేజీ లెక్చరర్ రవి వర్మ ప్రేమ పాఠాలను చెప్పాడు. విషయం తెలుసుకొన్న అమ్మాయి ఆలంబి తల్లిదండ్రులు చదువును చాలించి కౌతాళం నుండి ఆదోనికి తీసుకొచ్చారు. అయితే ఆదోనిలోని బాలికల కళాశాలలో చేర్పించారు. అక్కడితో చాలించక లెక్చరర్ మళ్లి అలంబికి మాయ మాటలను చెప్పి లొంగ తీసుకున్నాడు. తనను పెళ్ళి చేసుకుంటానని మూడు సంవత్సరాల నుండి లైంగికంగా వేధించాడని విద్యార్థిని వెల్లడిం చింది. ఇంటర్ పరీక్షలనంతరం పెళ్లి చేసుకుంటానని రవి వర్మ మాటలను నమ్మిన పరీక్షలు సమీపిస్తున్నాయని, పెళ్లి ఏర్పాట్లు చేసుకుందామని లెక్చరర్ రవి వర్మను అడిగింది. ప్రియుడు ఒక్కసారిగా నేను ఒక్కసారిగా లెక్షరర్‌ను నీవు స్టూడెంట్‌వు... నీకు నాకు పెళ్లేంటి అని యకసకాలుగా మాట్లాడడంతో తాను మోసపోయానని ఆలంబీ గమనించింది. దీంతో మోసపోయిన తనకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌ను కలిసి బోరుమని కన్నీరు పెట్టుకొంది. మోసగించిన రవివర్మపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేసింది. మూడు సంవత్సరాలుగా తనను హింసించి తనకు నేడు ఆ పాపం తనకు సంబంధం లేదంటూ, బోక్కాయిస్తున్న లె క్చరర్ రవి వర్మతో వివాహం చేయాలని ఆమె సబ్ కలెక్టర్‌తో ప్రాధేయ పడింది.




మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**ఆలంబికకు న్యాయం చేయకపోతే పోరాటం చేస్తా : ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు**

అలంబికను లైంగికంగా మోసగించిన రవి వర్మ తనను వివాహం చేసుకోకపోతే విద్యార్థి సంఘాల నాయకుడిగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. పాఠాలు చెప్పాల్సిన లెక్చరర్ ప్రేమ పాఠాలు చెప్పి విద్యార్థులను మోసగించడం దారుణమన్నారు. కాలేజీల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు అధ్యాపకుల మోసపు మాటల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఇలాంటి బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నిర్వీర్యం చేసుకోకూడదని పేర్కొన్నారు.

# బిజినవేములలో ఉచిత పశువైద్య శిబిరం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని బిజినవేముల గ్రామంలో సోమవారం ఉచిత పశువైద్యం శిబిరం నిర్వహించినట్లు పశువైద్యాధికారి డాక్టర్ కృష్ణకుమార్ తెలిపారు. ఈ శిబిరంలో వివిధ పశువులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. 88 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు, 46 బర్రెలకు, దూడలకు నట్టల నివారణ మందు, 6 గర్భకోశ వ్యాధులకు, 26 సాదారణ చికిత్సలు, 8 పశువులకు పరీక్షలు, 2 యధసూదులు వేసినట్లు డాక్టర్ తెలిపారు. పశువుల పట్ల రైతులు ఎప్పటికప్పుడు జబ్బు సోకితే వెంటనే పశువైద్యాధికారిని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటనరీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ కృష్ణకుమార్

# విద్యుత్ కార్మికులకు అండగా తెలుగునాడు విద్యుత్ సంఘం



యూనియన్‌లో చేరిన వారిని సత్కరిస్తున్న యూనియన్ నాయకులు

**డోన్, మేజర్ న్యూస్ :** విద్యుత్‌కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తూ వారికి అండగా నిలుస్తున్న ఏకైక సంఘం తెలుగునాడు విద్యుత్ సంఘం ఒక్కటేనని తెలుగునాడు డివిజన్ అధ్యక్షులు రవి అన్నారు. బేతంచెర్ల సబ్ డివిజన్ పరిధిలోని తెలుగునాడు విద్యుత్ సంఘం డోన్ డివిజన్ అధ్యక్షులు రవీంద్ర వరప్రసాద్, సెక్రటరీ నాగచంద్రుడుల ఆధ్వర్యంలో సోమవారం బేతంచెర్ల సబ్‌డివిజన్‌లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులు, కాంటాక్ట్ కార్మికులు తెలుగునాడు విద్యుత్‌కార్మిక సంఘంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగునాడు విద్యుత్‌కార్మిక సంఘం విద్యుత్ కార్మికుల పక్షాన నిలబడుతూ వారి సమస్యలపై అధ్యయనం చేస్తూ, వారికి ఎటువంటి సమస్యలు వచ్చిన మన యూనియన్ ముందుండి సమస్యలను పరిష్కారం చేస్తుందన్నారు. అలాగే విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులైనటువంటి ఆపరేటర్స్ మరియు పోల్ టు పోల్ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సంబందించిన సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తా మన్నారు. నేడు యూనియన్‌లో చేరిన వారు లైన్‌మెన్‌లు మస్తాన్, కృష్ణమూర్తి, ఏఎల్ఎం రాముడు, పోల్ టు పోల్ కార్మికులు సుబ్బ య్య, మల్లేషు, సోమన్న, ఆపరేటర్స్ పిఎల్.సోమన్న, శ్రావణ్ కుమార్‌రెడ్డిలు ఉన్నారు. ఉపాధ్యక్షులు మధు, లైన్‌మెన్ కృష్ణారెడ్డి, ఈసి మెంబర్ చంద్రశేఖర్‌గౌడ్, సూర్యనారాయణలు పాల్గొన్నారు.

# 7స్టార్స్ ఆర్కెస్ట్రా, రికార్డింగ్ స్టూడియో అధినేత ఫయూం మృతి





ఫయూం(ఫైల్‌ఫోటో)

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** కర్నూలు నగరలలోని 7స్టార్స్ ఆర్కెస్ట్రా, రికార్డింగ్ స్టూడియో అధినేత ఫయూం ఆదివారం రాత్రి మృతిచెందారు. ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావంతో చికిత్స అందేలోపే మృతి చెందారు. ఫయూంకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారం క్రితమే కుమార్తెకు ఘనంగా వివాహం చేశారు. 30ఏళ్ల క్రితం కర్నూలు నగరంలో సినిమా ఆర్కెస్ట్రాలో జాజ్‌డ్రమ్మర్‌గా అరంగ్రేటం చేసి 7స్టార్స్ ఆర్కెస్ట్రాను స్థాపించారు. ఆ తర్వాత రికార్డింగ్ స్టూడియోను ఏర్పాటు చేసి ఎంతోమంది కళాకారులకు ఉత్తమ, నాణ్యమైన సంగీతాన్ని, రికార్డింగ్‌ను అందించారు. 2016లో అప్పటి కర్నూలు ఎసూఈప్ప ఆర్‌కె.రవిక్రిష్ణ ఆధ్వర్యంలో నేత్రదానంపై చెయ్ చెయ్ నీ కళ్లు దానం చెయ్ అనే పాటను రికార్డుల చేశారు. ఇటీవ కోడుమూరు సీఐ తబ్రేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గుడ్‌టచ్-బ్యాడ్‌టచ్ అనే వీడియో సాంగ్‌ను జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఫయూం అంత్యక్రియలు సోమవారం ముగిశాయి. ఫయూం మృతి పట్ల కళాకారులు కన్నీటిపర్యంతమయ్యారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో జిల్ల కేంద్రంలోని పెద్దపాడు గ్రామంలోనూతనం గా నిర్మిస్తున్న శ్రీ భీరప్పస్వామి దేవాలయానికి కొడితం శివప్రసాద్‌రెడ్డి రూ.1.10లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కురువ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకె.రంగస్వామి, గుడిసె శివన్న మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం దాతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు పాలసుంకన్న, వెంకటేశ్వర్లు, కేసి.నాగన్న, కొత్తపల్లి దేవేంద్ర, తవుడు శ్రీనివాసులు, తిరుపాలు, పెద్దపాడు పుల్లన్న, పెద్దబీచుపల్లి, హరిదాసు, పర్ల చిరంజీవి, రామక్రిష్ణ, వీరన్న, మద్దిలేటి, నాగయ్య, రంగస్వామి పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దృశ్యం

# సమస్యలు సమన్వయంతో పరిష్కరించాలి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** కాలనీల్లో ఏర్పడే చిన్నపాటి సమస్యలను సంబంధితాధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని వడ్డేగేరి, బుధవారపేట, ఎ.క్యాంపు, జోహరాపురం ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. వివిధ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను, పలు కాలనీలో సమస్య ప్రదేశాలను కమిషనర్ పరిశీలించారు. కొండారెడ్డిబురుజు వద్ద మ్యాన్‌హోల్‌పై వెంటనే మూత పెట్టించాలని, బుధవారపేట, ఏక్యాంపుల్లో ప్యాకెట్ పార్కుల్లో అభివృద్ధి పనులు, జోహరాపురంలో మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ మనోహర్‌రెడ్డి, ట్రైనీ ఏఈ రామ్మోహన్ పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న కమిషనర్

# ముగిసిన హాకీ టోర్నమెంట్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఎస్టీబీసీ హాకీ మైదానంలో నిర్వహిస్తున్న 7ఎసైడ్ హాకీ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. నెహ్రూ మెమోరియల్ స్కూల్ పూర్వపు విద్యార్థులు రాము, త్రినాథ్, ఈశ్వర్, రఫిక్‌షా ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఈ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో ఎస్టీబీసీ సీనియర్ జట్టు బ్రేక్ హాకీ క్లబ్‌పై 3-1తేడాతో విజయం సాధించింది. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్మరంలో సీనియర్ హాకీ క్రీడాకారుడు మాధవరావు, రాము, ఆదినారాయణ, సుదర్శన్ పాల్గొన్నారు.




కప్‌ను అందజేస్తున్న దృశ్యం

# బాలికల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** బాలికల రక్షణ, అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివిఆర్.సాయిగోపాల్ అన్నారు. 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్‌జోన్స్, నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే వ్యాసరచన గోడపత్రికలను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా డివిఆర్.సాయిగోపాల్, రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికల హక్కులు చట్టాలు అనే అంశంపై వ్యాసరరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ వాయిజ్‌మహమ్మద్ పాల్గొన్నారు.




# హ్యాండ్‌బాల్ సంఘం రాష్ట్ర కోశాధికారిగా రుద్రారెడ్డి



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** హ్యాండ్ బాల్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న రుద్రారెడ్డి రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికయ్యారు. విశాఖపట్నంలో జరిగిన హ్యాండ్‌బాల్ సంఘం ఎన్నికల్లో రుద్రారెడ్డి రాష్ట్ర కోశాధికారిగా ఎంపికయ్యారు. రుద్రారెడ్డి ఎన్నిక పట్ల క్రీడా సంఘాల ప్రతినిధులు కేఈ జగదీష్‌కుమార్, శ్రీనివాసులు, ఈశ్వర్‌నాయుడు, అవినాష్‌శెట్టి, శ్రీధర్‌రెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రుద్రారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆనందదాయకమన్నారు. రాష్ట్రంలో హ్యాండ్‌బాల్ క్రీడతోపాటు క్రీడాకారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

సూర్య



# అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సంత జూటూరు గ్రామామంలో అక్రమంగా నిల్వచేసిన 14 రేషన్ బియ్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు బండి ఆత్మకురు ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. సోమవారం ఎస్ఐ మాట్లాడుతూ తమకు అందిన సమాచారం మేరకు సంతజూటూరు గ్రామానికి చెందిన వీరారెడ్డి అనే వ్యక్తి దగ్గర అక్రమంగా నిల్వ చేశారని,అక్రమ రవా ణా చేయడానికి సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యం ప్యాకెట్లను దాడి చేసి స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు. విఆర్ఓ సమక్షంలో పంచదామ నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులకు రిమాండ్‌లి బండి ఆత్మకూరు గ్రామానికి చెందిన దేవదాసు ( 68 ) పొలం దగ్గర పని చేసుకుంటూ ఉండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఈనెల 13వ తేదీ సాయంత్రం వచ్చి డబ్బులు ఇవ్వమని అడగగా అందుకు దేవదాసు అనే వ్యక్తి నా దగ్గర డబ్బులు లేవు అని చెప్పడని, డబ్బులు ఇవ్వకపోతే ఉద్దేశపూర్వకంగా నిన్ను చంపుతామని బెదరించి తన చేతిలో ఉన్న కర్ర తీసుకొని విచక్షణారహితంగా తలమీద కొట్టడంతో దేవదాసు కు బలమైన రక్త గాయాలైన ఫిర్యాదు మేరకు. కేసు నమోదు చేయడం జరిగింది. కేసు విచారణలో భాగంగా ఈ దినము నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి,ఎస్సై జగన్మో హన్ ఆధ్వర్యంలోని సిబ్బంది సంత జూటూరు పికప్ ఆనకట్టు దగ్గర పరమటూరు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 1100 రూపాయలు డబ్బులు స్వాధీనం చేసుకోవడం చేసుకున్నట్లు తెలిపారు. రిమాండ్ చేయడం జరుగుతుంది. అరెస్టు అయిన ఇద్దరు యువకులు హరీష్(21), సుధీర్ (22) లకు రిమాండ్ కి పంపించినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

# పారిశ్రామిక వేత్తలు యువతకు ఉపాధి కల్పించాలి

– ఏషియన్ సిమెంట్స్ ఫ్యాక్టరీ అధినేత గోళ్ళ రాజేంద్ర ప్రసాద్



గోళ్ళ రాజేంద్ర ప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం



రైస్ మిల్లును ప్రారంభిస్తున్న గోళ్ళ రాజేంద్ర ప్రసాద్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ :** పారిశ్రామికవేత్తలు యువతకు ఉపాది కల్పించాలని ఏషియన్ సిమెంట్స్ ఫ్యాక్టరీ అధినేత గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ కోరారు. డోన్ సమీపంలోని కంబాలపాడులో ఉదయ్ రైస్ మిల్, షాటెక్స్‌ను ఆయన ప్రారంభించారు. ముందుగా పట్నం వీరయ్య శెట్టి, వీర లక్ష్మయ్య ఆయనకు ఘన స్వాగతం పలికారు. రైస్ మిల్లును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లు దినదినాభివృద్ధి చెందాలన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఫ్యాక్టరీలను ప్రారంభిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిర్‌టెల్ శ్రీనివాస్, పట్నంశెట్టి మద్దులేటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కనెక్షన్లు తొలగించండి

- **30** రోజులైనా అందని త్రాగునీరు
- ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం
- సీపీఎం నాయకులు



సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కార్యాలయాల చుట్టు సంవత్సరాల తరబడి నాగనాథహళ్ళిలో 14కోట్లతో నిర్మించిన ఆస్పరి వాటర్ స్కీమ్‌కు ఉన్న అక్రమ కనెక్షన్లు తొలగించాలని ఆస్పరి మూలింటి రాధమ్మ, చిగిలి సర్పంచు రాధాకృష్ణ, జిల్లా కేడిసిసి బ్యాంకు మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, అఖిలపక్ష పార్టీల నాయకులు విరుపాక్షి, బాలకృష్ణ, రంగస్వామి, రామాంజనేయులు, మేకల రంగనాథ్ యాదవ్, మూలింటి చంద్రశేఖర్‌లు ఆదోని సబ్ కలెక్టర్‌ను కోరారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2006లో ఆస్పరి మండలంలో తాగునీటి సమస్యను పరిష్కరించడానికి అప్పటి మంత్రి మూలింటి మారెప్ప రూ.14కోట్లతో 15 గ్రామాలకుతాగునీరు అందించేవిధంగా డిజైన్ చేసి ఆస్పరి వాటర్ స్కీమ్ తీసుకురావడం జరిగిందన్నారు.ఈ అక్రమ కనెక్షన్లపై చర్చ జరిగిందని, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు.

# పశువైద్య శిబిరాలు ప్రారంభం



**శిరివెళ్ళ, మేజర్‌న్యూస్ :** శిరివెళ్ళ మండల పరిధిలోని పలు గ్రామాల్లో 20వ తేదీ నుంచి ఈ నెల 31వ తేదీ వరకు పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు శిరివెళ్ళ పశు వైద్యాధికారి దస్తగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శిరివెళ్ళ మజరా గ్రామమైన ఖాదర్‌బాదర గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 1250 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను ఇవ్వడం జరిగిందని, 47 దూడలకు డీవార్మింగ్ చేసి గేదె జాతి పశువులకు చికిత్స అందించడం జరిగింది. ఈ చికిత్స ద్వారా దూడలలో రక్తహీనత తగ్గించడం, వయస్సుకు తగ్గట్టు బరువు పెరగడం, పోషకాల లభ్యత వలన త్వరగా ఎదుగుట, వ్యాధి నివారణ శక్తి పెంపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందించడం వలన పశువులకు ఏడాదికి ఒక దూడను ఇవ్వడం జరుగుతుందని, పాడి పెంపకం లాభదాయకంగా పెరుగుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తులసమ్మ, దేవరాయరెడ్డి, వెంకటసుబ్బయ్య, ఈశ్వర్, హరీష్, విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా వేసిన వెంచర్లను వెంటనే తొలగించాలి

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్:** మద్దికెర మండలంలో అక్రమంగా వేసిన వెంచర్లను తొలగించాలని సీపీఎం పార్టీ మండల శాఖ కార్యదర్శి కడవల రవి కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మద్దికెర మండలంలో చాలా చోట్ల పంచాయతీ కార్యాలయంలో ఏటువంటి పర్మిషన్ లేకుండా ఇష్టానుసారంగా వెంచర్లు వేసుకుంటూ, ఎన్ఏ కూడ చేయకుండా వెంచర్స్‌లో సరైన మౌళిక సదుపాయాలు లేకుండా వెంచర్లు ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. వెంచర్‌లోకి వెళ్లాలంటే రోడ్డు సదుపాయం కూడ లేని వెంచర్లను తొలగించాలని గతంలోనే అధికార దృష్టికి తీసుకెళ్లామని, తుతూ మంత్రంగా తనిఖీలు చేసి తొలగించాలన్నారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఉధ్యమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

# నారాలోకేష్‌ను ఉపముఖ్యమంత్రిని చేయాలి



మాట్లాడుతున్న వై.నాగేశ్వరరావుయాదవ్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్‌ను ఉపము ఖ్యమంత్రిని చేయాలని తెలుగు దేశం పార్టీ బీసీ సాధికార సం ఘం రాష్ట్ర కన్వీనర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నా రు. సోమవారం నగరం లోని తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. కుప్పం నుంచి మొదలుకొని శ్రీకాకుళం వరకు ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలను నారాలోకేష్ తెలుసుకున్నా రన్నారు. నారాలోకేష్ పార్టీలోని ప్రతి కార్యకర్తకు భరోసా కల్పిస్తున్నా రన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి నారాలోకేష్ కృషి చేస్తున్నారన్నారు. అటువంటి నాయకుడిని ఉపముఖ్యమంత్రి చేస్తే రాష్ట్రం బాగుపడుతుందన్నారు.

# 160 లీటర్ల నాటుసారా పట్టివేత : ఎనిమిది మంది అరెస్ట్

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** నగరంలోని ముజఫర్ నగర్ కు చెందిన 8 మంది వ్యక్తులు నాటుసారా అమ్ముతున్నారన్న సమాచారంతో వారిని అదుపు లోకి తీసుకొని వారి వద్ద నుండి 160 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు నాలుగో పట్టణ ఎస్ఐ గోపీనాథ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ముజఫర్ నగర్ కు చెందిన జుబేర్ ,షేక్షావలి, షేక్ షాషావలి, షేక్ అక్బర్ మరో నలుగురు వ్యక్తులు ముజఫర్ నగర్ లోని ఆటో స్టాండ్ వద్ద మరియు కొత్త బస్టాండ్ వెనక ప్రాంతాలలో సారాయి విక్రయిస్తున్నారని సమాచారంతో సోమవారం నాల్గవ పట్టణ ఎస్సై తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించా వారిని అదుపులోకి తీసుకొని విచారించి వారి వద్ద నుంచి 160 లీటర్ల నాటుసా రా స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై గోపీనాథ్ తెలిపారు.

# విద్యుదాఘాతంతో కార్మికునికి గాయాలు

**ఓర్వకల్లు,మేజర్ న్యూస్ :**



విద్యుదాఘూతంతో కార్మికునికి గాయాలైన సం ఘటన చోటు చేసుకుంది. గడివేముల మండలం ఎల్ కె తాండాకు చెందిన జయరాం నాయక్ మండల పరిధిలోని కాల్వ గ్రామంలో ఉన్న ఫ్రెష్ బౌల్ పుట్టగొడుగుల కంపెనీ లో సోమవారం తన విధుల్లో భాగంగా డ్రిల్లింగ్ పనులు నిర్వహిస్తుండగా విద్యుదాఘాతానికి గురై సృహ కోల్పోయి పడిపోగా స్థానిక కార్మికులు గమనించి వెంటనే చికిత్స నిమిత్తం ఓర్వకల్లు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు పరిశీలిస్తుండగానే మెరుగైన చికిత్స కొరకు కారులో కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కార్మికునికి కాలిన గాయాలయ్యాయని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు తెలిపారు. ఈ విషయంపై కంపెనీ యాజమాన్యాన్ని చరవాణిలో వివరాలు అడగగా జరిగిన ప్రమాదం కార్మికుని పొరపాటు వల్లే జరిగిందని కర్నూల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స ఇప్పిస్తున్నామని ఎటువంటి ప్రమాదం లేదని తెలిపారు. గతంలో కూడా కంపెనీలో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటున్న కంపెనీ యాజమాన్యం కార్మికులకు ఎటువంటి రక్షణ చర్యలు పాటించకుండా కార్మికులతో పని చేయించుకుంటున్నారని లేబర్ యాక్ట్ చట్టం ప్రకారం కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని నిర్ణీత సమయం కంటే ఎక్కువ సమయం కార్మికులతో పని చేయించుకుంటున్నారని పలువురు ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.ప్రమాదంలో గాయపడిన బాధితునికి కంపెనీ యాజమాన్యం స్పందించి నష్టపరిహారం అందించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు.ఈ విషయంపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ తెలిపారు.

# వయోజన విద్య ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం

## - పుస్తకాలు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి



వయోజన విద్యపై పుస్తకాలుఆవిష్కరిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** వయోజన విద్య, డియర్‌డీఏ వెలుగు డిపార్ట్‌మెంట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వయోజన విద్య అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆధ్వర్యంలో అక్షర వెలుగు, అధ్యాపక దర్శిని పుస్తకాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ జరిగే ఉల్లాస్ ప్రోగ్రాంలో భాగంగా వయోజన విద్యా కేంద్రాలను ప్రతి జిల్లా, మండల ఆఫీసర్లు తప్పని సరిగా వయోజన విద్యా కేంద్రాలను సందర్శించవలెనని ఆదేశించడం జరిగిందని అన్నారు. ఈ కేంద్రాలలో ప్రతి 10 మంది నిరక్షరాశులకు ఒక వాలంటరీ టీచర్ ఉండేలా చూడాలని, ఈ కేంద్రాలు సాయంత్రకాలం 5 గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహించాలని తెలిపారు. ఈనెల 23వ తేదీ నుంచి ఈ కేంద్రాలు ప్రారంభించవెనని ఆదేశించడం జరిగిందని, ప్రతి గ్రామంలోని పంచాయతీ సెక్రటరీలు వయోజన విద్యా కేంద్రాలను సందర్శించవలెనని, అదే విధంగా మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో తప్పని సరిగా ఈ కేంద్రాల పని తీరును చర్చించవలెనని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్ఓ రాము నాయక్, వయోజన విద్య ఉపసంచాలకులు చంద్రశేఖర్‌రెడ్డి, నంద్యాల జిల్లా వయోజన విద్య నోడల్ ఆఫీసర్ భాస్కర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో సుబ్బారెడ్డి, డీఈవో జనార్ధన్‌రెడ్డి, డీఎల్‌డీవో, ఐసీడీఎస్ ఈడీ, తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి రాని ఉపాధ్యాయులు తెరుచుకోని తరగతి గదులు

## - ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు జారీ




సమయానికి తెరుచుకోని పాఠశాల గదులు



ఆకస్మిక తనిఖీ చేస్తున్న డీఈఓ జనార్ధన్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాల మండలంలోని వెంకటేశ్వరపురం ప్రాథమిక పాఠశాల గదులు ప్రార్థనా సమయానికి తెరుచుకోకపోవడంతో విద్యార్థులు బయటనే నిలబడ్డారు. ఈవిషయం నంద్యాల డీఈఓ జనార్ధన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేయడంతో వెలుగులోకి వచ్చింది. ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు వెళ్లకపోతే విద్యార్థులు బడులకు ఎలా వస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉంటారని విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వారిపపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాల ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డీఈఓ జనార్ధన్‌రెడ్డి తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో ముస్లీం యువకులు చేరిక



అబ్దుల్లాకు కాంగ్రెస్ కండువా వేస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్‌పార్టీలో ముస్లీం వీధి, బండిగిరికి చెందిన ముస్లీం యువకులు ఇంచార్జీ బోయ క్రాంతి నాయుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారంస్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, సుల్తాన్ అబ్దుల్లా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, అబ్దుల్లాను పత్తికొండ పట్టణ ఉపాధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా, మహబూబ్ బాషా, మస్తాన్ వలి, పోతుల హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వరులకు పల్లకీ సేవ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ఉమా మహేశ్వరుల పల్లకిసేవను సోమ వారం నాడు యాగంటి క్షేత్రం నందు వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల ను భక్తిశ్రద్ధలతో అలంకరించి వేద మంత్రోచ్ఛర నడుమ పల్లకిలో కూర్చొబెట్టి ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాత పాడు సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి, ఆలయ ఈ.ఒ చంద్రుడు, ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



# మంత్రిని కలిసిన ముద్దం నాగ నవీన్

## - మంత్రి ఫరూక్‌కు ఘన స్వాగతం



మంత్రికి పుష్పం గుచ్ఛం అందజేస్తున్న ముద్దం నాగ నవీన్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను నంద్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు ముద్దం నాగనవీన్ కలిశారు. ముందుగా నవీన్ మాట్లాడుతూ ఫరూక్ సహాయ సహకారాల వల్లే సభ్యుడిగా అవకాశం దక్కిందన్నారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. అంతకు ముందు ఉమ్ర యాత్రను ముగించుకొని నంద్యాలకు వచ్చిన ఫరూక్‌కు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రధానంగా మైనార్టీ నాయకులు చాబోలు ఇలియాస్, మత పెద్దలు ఆయనకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# శివస్వాముల భిక్ష ప్రారంభించిన అభిరుచి మధు



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని గుడిపాటిగడ్డలో వెలసిన మల్లిఖార్జునస్వామి దేవాలయంలో శివ స్వాముల భిక్షా కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా బీజేపీ కో ఆర్డినేటర్ అభిరుచి మధు ప్రారంభించారు. భిక్ష నిర్వాహకుల పిలుపు మేరకు అక్కడికి వెళ్లిన అభిరుచి మధు భిక్షను ప్రారంభించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కశెట్టి చంద్రశేఖర్, రమేష్ బాబు, చల్లా మధు, లక్ష్మీరెడ్డి, ఉపేంద్రనాథ్‌రెడ్డి, కుమ్మరి రాముడు, నిమ్మకాయల సుధాకర్, శ్రీనివాసులు, రమేష్, రామకృష్ణ తదితరులు ఉన్నారు. అనంతరం ఆయనను సన్మానించారు.

# దొంగ అరెస్టు

## - నాలుగు తులాల బంగారు రికవరీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని గాయత్రీ ఎస్టేట్‌లో దొంగతనానికి పాల్పడిన నిరంజన్ రెడ్డి ముద్దాయి అరెస్ట్ చేసిన అతని వద్ద నుండి నాలుగు తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేసిన రిమాండ్‌కు తరలించినట్లు సోమవారం మూడవ పట్టణ సీఐ పి. శేషైయ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గౌతమి గాయత్రీ ఎస్టేట్‌లో వున్న రాజేశ్వరి నగరంలో నివాసం వుంటున్న గౌతమి ఇంటికి తాళం వేయకుండగా, డోర్ మాత్రం వేసి పిల్లలతో ఇంటి కింద పార్కింగ్ ఏరియా లో తన పిల్లలను అడిపించుకుంటూ ఉండగా నిరంజన్ రెడ్డి ముద్దాయి ఇంటిలోకి ప్రవేశించి బెడ్ రూమ్ లోకి వెళ్లి బీరువా లాకర్ లో ఉన్న రెండు బంగారు గాజులు మూడు తులాలు, ఒక బంగారు నల్లపూసల దండ ఐదు గ్రాములు, మరియు ఒక బంగారు ఉంగరాన్ని ఐదు గ్రాములు దొంగలించుకొని వేల్లిపోయాడు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సోమవారం చిత్తారి వీధికి చెందిన నీరంజన్ రెడ్డి అరుంధతి నగర్ కు వెళ్ళు దారిలో ముద్దాయిని స్వాధీనంలోకి తీసుకొని అతని వద్ద నుండి 4 తులముల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకోని ముద్దాయిని కోర్ట్ నందు హాజరు పర్చడమైనది.

# దొంగ అరెస్టు .. రిమాండ్

## - రూ.13500 స్వాధీనం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలో గాయత్రీ ఎస్టేట్ ఉన్న ఏటీయం వద్ద ఓవ్యక్తిపై దాడి చేసి అతని వద్ద నుండి రూ.13500 లాకెల్లిన హరిజన స్వాములు అనే దొంగను సోమవారం అరెస్ట చేసి రిమాండ్‌కు తరలించినట్లు మూడవ పట్టణ సిఐ పి శేషైయ తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 16 తారీకు గాయత్రి ఎస్టేట్ వద్ద వున్నా ఏటీయం సెంటర్‌లో నాగరాజు అనే వ్యక్తి డబ్బులు లేక్కపెడుతుండగా ముద్దాయి, ఫిర్యాదు వద్దకు వచ్చి తన ముఖముపైన గుద్ది, చేతిలో వున్నా రూ.13,500/- రూపాయలను దొంగలించు కొని పోయినాడు. ఈ విషయములో ఫిర్యాదు హరిజన స్వాములు కర్నూల్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి. ముద్దాయిన స్వాములును కిసాన్ ఘాట్ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడమైనది.

# అనుమతి లేకుండా నిర్మించిన వాటర్‌ప్లాంట్ నిలుపుదల



**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండలంలోని చాకరాజువేముల గ్రామంలోని బి.సి కాలనీలో అనుమతులు లేకుండా నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం నిలుపుదల ఉత్తర్వులు జారీ చేవారు. ఈ సందర్భంగా మండల వాల్టా అథారిటి అధికారులు మాట్లాడుతూ గ్రామస్థుల ఫిర్యాదు మేరకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.సి కాలనీలో పంచాయితీ బోరు ఉన్నదని కానీ సమీపంలో అదే గ్రామానికి చెందిన తులసి రాముడు ఎటువంటి అనుమతులు లేకుండా బోరు వేసి వాటర్ ప్లాంట్‌ను నిర్మించుకొని నీళ్ల వ్యాపారం చేయడం వలన ప్రభుత్వ బోరుకు నీరు సరిగా రాక గ్రామానికి మంచినీటి కొరకు ఇబ్బందులు కలుగుతున్నందున వాల్టా చట్టం ప్రకారం ఒక బోరు నుండి ఒక బోరుకు కనీసం 250మీటర్లు దూరం ఉండాలని వాల్టా చట్టానికి వ్యతిరేకంగా బోరును వేసి వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినందుకు వాటర్ ప్లాంట్‌ను నిలుపుదల చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుభద్ర,ఎంపిడిఒ కె. సావిత్రి , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలూరు ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడి పోస్టులకు దరఖాస్తు చేసుకోండి.. సిడిపిఓ బాలామణి


మాట్లాడుతున్న సిడిపిఓ కె.వి.బాలామణి

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఖాళీగా ఉన్న అంగన్‌వాడి కార్యకర్త, ఆయాల పోస్టులకు అర్హులైన వివా హితులు దరఖాస్తు చేసుకోవాలని ఆలూరు ప్రాజెక్టు సిడిపిఓ కె.వి. బాలామణి తెలిపారు.ఆలూరు ప్రాజె క్టు పరిధిలో ఆలూరు మండలంలో ముద్దనగేరి గ్రామలో బిసి.ఏ అంగన్ వాడి కార్యకర్త పోస్టు రిజర్వు చేయగా అరికెర గ్రామంలో 3వ సెంటర్ నందు ఆయా పోస్టు జనరల్ కు కేటాయించారు. అలాగే చిప్పగిరి మండలంలో గుమ్మనూరు గ్రామంలో అంగన్ వాడి కార్య కర్త ఓసి కి కేటాయించగా ఆయా పోస్టులలో కుందన గుర్తి 1 వ సెంటర్ ఓసి కి,రామదుర్గం 2 వ సెంటర్ ఎస్సీ కి రిజర్వు,చిప్పగిరి 2 సెంటర్ బిసి.డి లకు కేటాయించారు.అలాగే హొలగుంద మం డలంలో రెండు కార్యకర్తల పోస్టులు 4 ఆయా పోస్టులు కాళీ అవ్వగా అందులో బి.జి. హళ్లి బి.సి.ఈకు కేటాయించగా, మూగ మానుగుంది బిసి.డి కేటాయించారు.అలాగే ఆయా పోస్టు లలో గజ్జె హళ్లి.1, బిసి.డి,కోగిలతోట2.ఎస్సీ కు, హెబ్బటం.2 ఎస్టీ లకు రిజర్వు చేయగా నెరణికి.2 ఈ డబ్ల్యూ ఎస్ కు రిజర్వు చేసినట్లు సిడిపిఓ తెలిపారు.అర్హత ఉన్న యువతులు ఈ నెల 28 వతేది సాయంత్రం 5గంటలలోపు సంభధితకార్యాలయాల్లో అందించాలని తెలిపారు.స్థానికులయి వివాహితులై 01-07-2024తేదీ నాటికి అభ్యర్థుల వయసు 21 ఏళ్ళు నిండి 35 లోపు ఉండాలని కార్యకర్త పోస్టుకు10 వ తరగతి ఉత్తీర్ణులు కావాలని ఆయా లు 7 వ తరగతి పాస్‌అయి ఉండాలనితెలిపారు.అలాగే కుల ధ్రువీకరణ,వయసు, విద్యార్హత, వితంతు అయితే డెత్,వికలాంగుల సెర్టిఫికెట్,ఆధార్ రేషన్,నివాస ధ్రువీకరణ లాంటి పత్రాలు నకలు దరఖాస్తు తో పాటు పెట్టాలని అలాగే రెండు ఫొటోలు జత పరచాలని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే ఐసిడిఎస్ కార్యాలయంలో అధికారులను కలవాలని వారు తెలిపారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :**మండల పరిధిలోని ఆగవెలి,రామక్రిష్ణాపురం, ఎస్.హెచ్.ఎర్రగుడి మన్నెకుంట, గ్రామాలలో విస్తృతంగా సోమవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంబాబు ప్రారంభించారు.ఆగవెలి కార్యక్రమం అనంతరం కంబాల పాడు గ్రామంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు తిక్కారెడ్డి పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంబాబులు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఆగవె లిలో రై.10లక్షల సిసి రోడ్డు,అలాగే గోకులం షెడ్డును రామక్రిష్ణపురం లో సిసి రోడ్డు,ఎస్.హెచ్.ఎర్రగుడి గ్రామంలో రెండు సిసి రోడ్లు, మన్నెకుంట గ్రామంలో సిసి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు.ఆయా గ్రామాల ప్రజలు కె.యి శ్యాంబాబుకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు కె.యి నందీశ్‌గౌడు,అలం కొండ నబిసాహెబ్,కటారుకొండ మర్రి శ్రీరాములు,బోయ బొంతిరాళ్ల రఫి,మాధాపురం గురుస్వామి,ప్రసాదు,అగవెలిలో వెంకటేష్‌గౌడు, ఈశ్వరయ్య, రామక్రిష్ణాపురంలో క్రిష్ణగిరి సర్పంచ్ పి.వరలక్ష్మి, పి.దామోదర్‌నాయుడు, వెంకటేశ్వర నాయుడు, ఎస్.హెచ్.ఎర్రగుడి గ్రామంలో వై.సురేంద్రారెడ్డి,సజ్జాద్ అహ్మద్,జి.సుభాన్,మన్నెకుంటలో క్రిష్ణమూర్తి, ఇంకా పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రత్యేక మొబైల్ ఆధార్ శిబిరాలు - ఎంపిడిఓ సావిత్రి


మాట్లాడుతున్న ఎంపిడిఒ కె. సావిత్రి

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:** నేటి నుండి మండలంలోని ఆయా గ్రామాలలో ప్రత్యేక మొబైల్ ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్న ట్లు ఎంపిడి కె. సావిత్రి తెలిపా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ 21వ తేదీన దొర్నిపాడు 1, 22న దొర్నిపాడు 2, 23న కొండాపురం, 24న బుర్రారెడ్డిప ల్లె మరియు 27న చాకరాజువే ముల, 28న చాకరాజువేముల, 29 డబ్ల్యు కొత్తపల్లె, 30 డబ్ల్యు కొత్తపల్లె ఆయా గ్రామాలలోని గ్రామ సచివాలయం నందు డిజిటల్ అసిస్టెంట్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక మొబైల్ ఆధార్ శిబిరాలను నిర్వహిస్తున్న ట్లు ఆమె తెలిపారు. ఉదయం 9ః 30 నిముషాల నుండి సాయంత్ర ం 5ః30నిముషాల వరకు మొబై ల్ ఆధార్ సేవలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు దండోరా ద్వారా ఆయా గ్రామాల ప్రజలకు తెలి యజేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె. సావిత్రి, కార్యాయల సిబ్బంది పాల్గొన్నారు.

## హోసూరు నుండి పెద్ద హుల్తి గ్రామానికి రోడ్డు వేయాలి



రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** హోసూరు నుండి పెద్దహుల్తి గ్రామా నికి రోడ్డు వేయాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం హోసూరు గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల కమిటీ సభ్యులు సురేంద్ర అధ్యక్షత వహించగా, మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, బ్రిటీష్ వారు వేసిన రోడ్డు ఇప్ప టి వరకు ఏటువంటి మరమ్మత్తులు లేకుండా రోడ్డు గుంతల మయమై పోయిందన్నారు. వెంటనే హోసూరు నుండి పెద్దహుల్తి గ్రామ రైతు పొలాలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హోసూరు నుండి పెద్దహుల్తి వరకు రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్య ంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గంగన్న, దస్తగిరి, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు మధు,గ్రామస్థులు గంగరాజు, నాగేశ్వరరెడ్డి, మస్తాన్, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, పాల్గొన్నారు.

## ప్రతి మహిళాకు అక్షరాస్యత ముఖ్యం..ఏపీఎం. రామేశ్వర్



వయోజన విద్యా అక్షరస్యత పై అవగాహన కల్పిస్తున్న ఏపీఎం. రామేశ్వర్

**సి.బెళగల్ మేజర్ న్యూస్:** మండలంలో స్త్రీ శక్తి భవన్ లో సోమవారం వయోజన విద్యా అక్షరస్యత పై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏపీఎం. రామేశ్వర్ మాట్లాడుతూ వయోజన విద్యా ద్వారా గ్రామాలలో స్త్రీలకు అక్షరస్యత అందించడమే లక్ష్యంగా పనిచేయాలని వెలుగు సిబ్బందికి సూచించారు. ఆయా గ్రామాల పొదుపు సంఘలా సభ్యులు పదిమంది చొప్పున కలిగిన గ్రూప్ సభ్యులకు ఒక్కరు వాలంటీర్ నియమిస్తూ వీరి ద్వారా పొదుపు సభ్యులకు అక్షరాస్యత నేర్పిస్తారని తెలిపారు. ఇందుకు గ్రామఖ్య విఓలు ముఖ్య పాత్ర పొంచించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏపీఎం. రామేశ్వర్, సిసి లు, విఓ లు మండల సమైక్య సభ్యులు, పొదుపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జీవామృతంతో పండించిన కూరగాయలు



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** జీవామృతం, ఘనజీవామృతం ఉపయోగించి ప్రకృతి వ్యవసాయంతో పంటలను సాగు చేస్తే సమాజానికి ఆరోగ్యకరమైన పంట దిగుబడులు వస్తాయని, అలాగే భూమి సారవంతమౌతుందని మండలంలోని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జీలు కదిరి బాష, నాగేశ్వరరెడ్డి, నిరంజన్లు సూచించారు. వారు సోమవారం ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన కూరగాయలు, ఆకు కూరలను స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో విక్రయ స్టాల్ను ఏర్పాటు చేసి, ఎంపీడిఓ, ఎన్ఆర్ఆజిఎస్, సచివాలయాల సిబ్బందికి సేంద్రియ ఏరువులు ఉపయోగించి ప్రకృతి వ్యవసాయంతో సాగు చేసిన పంటల వినియోగం వలన కలిగే లాభాలను వివరించారు. అనంతరం వారు సాగు చేసిన కృత్రిమ కూరగాయలైన వంకాయలు, బత్తాచి, నిమ్మ, బీట్రూట్,పచ్చిమిరప, కొత్తిమిర, గోంగూర, చుక్కాకు తదితర పంట ఉత్పత్తులను విక్రయించారు. ఈ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించటానికి ఈ స్టాల్స ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్పిలు 20 మంది పాల్గొన్నారు.

## బోగస్ పింఛన్ల ఏరివేతకు రంగం సిద్ధం


పింఛన్దారులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నకిలీ వికలాంగు ధ్రువపత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందుతున్న వారిని గుర్తించేందుకు ప్రత్యేక వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలు వచ్చే నకిలీ పెన్షన్లు కొనసాగనున్న నేపథ్యంలో కొత్తవారికి వైకల్య ధ్రువపత్రాలజారీని ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసింది. వైకల్య సర్టిఫికెట్ల జారీలో అక్రమాలకు పాల్పడిన వైద్యులనుగుర్తించి, వారిపై చర్యలు తీసుకునేందుకు కూడా ప్రభుత్వం అనర్హులు గుర్తించి వికలాంగ పింఛన్లు పై చర్యలు తీసుకుంటున్నారని ,అన్నారు పలు ప్రాంతాల నుంచి అనేక ఫిర్యాదులు అందాయని .ఆరోగ్య, వికలాంగుల పెన్షన్లను డాక్టర్ల బృందంతో మిడుతూరు మండల కేంద్రంలోని 15 వేల రూపాయల పెన్షన్‌దారులను వైద్య పరీక్షలు నిర్వహించారు.వారి నివేదికలను అధికారులకు పంపించినట్లు ఎంపీడీవో తెలిపారు సోమవారం నాడు దాదాపుగా 43 పెన్షన్లను వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందము ఈఓఆర్ డి.సంజన్న పంచాయతీ కార్యదర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు స్పెషల్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**పాములపాడు మేజర్ న్యూస్ :** ఆధార్ నమోదు కోసం ఈనెల 21నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు.మాట్లాడుతూ 0 నుంచి 5సంవత్సరాలలోపు చిన్నారులకు విద్యార్థులకు ఆధార్ నమోదుకు ఇది మంచి అవకాశమని అన్నారు. ఈ డ్రైవ్‌లో ఆదార్ నమోదుతోపాటుడ్రైవ్‌లో ఆదార్ నమోదుతోపాటు ఆధార్ అప్‌డేట్, మొబైల్ లింక్ కూడా పొందవచ్చని ఈ సౌకర్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు 21 పాములపాడు 22 ఎర్రగుడూరు 23 వేంపెంట 24 ఇస్కాల 27 తుమ్మలూరు 28 జూటూరు 29 రుద్రవరం 30 మిట్టకందల ఆయా గ్రామాలలోని సచివాలయాలలో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం..!

-ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వాడకం పై ప్రతేక స్టాల్



మండల కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్

**బెళగల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయం నందు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ మండల వ్యవసాయాధికారి మల్లేష్ కుమార్‌ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మండలంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రతేక స్టాల్ ద్వారా అమ్మకం ప్రారంభించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మండల పరిధిలోని కొండపురం, ముడుమాల, కంపాడు గ్రామాల పరిధిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పండించిన ఉత్పత్తులను ప్రతి సోమవారం స్థానిక ఎమ్మార్రో కార్యాలయం నందు అమ్మడం జరుగుతుందని మండల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని విషరహిత కూరగాయలు మరియు ఆకుకూరలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జులు రవిసాగర్, శేఖర్,వెంకటేష్ ఐసిఆర్పిలు తరుణ్,రాహుల్,రమేష్,పరుష, వెంకటేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :**

మండలంలో అంగన్వాడీలో ఖాళీల భర్తీకి శిశుసంక్షేమ శాఖ నోటిఫికేషన్ జరిచేసిందని అందులో భాగంగా గొల్లల దొడ్డి సంగాల కు అంగన్వాడీ టీచర్ పోస్టు కాగా కొత్త కోట-4,గుండ్రేవుల-1,3,తిమ్మందొడ్డి ఇ.డబ్లీవ్.ఎస్,మారందొడ్డి-2 గ్రామాలలో హెల్పర్ పోస్టు ఖాళీలు ఉన్నటు ప్రాజెక్ట్ సిడిపిఓ వరలక్ష్మి తెలిపారు. ఇందుకు పదవతరగతి పాసైనవారు, 35వయసు లోపు వారు అర్హులు కాగా ఆసక్తి గల స్త్రీలు ఈనెల 28 సాయంత్రం 5గంల లోపు సిడీపిఓ కార్యాలయం కోడుమూరు నందు సమర్పించాలని తెలిపారు.

## 24 వ తేది జాతీయ బాలిక దినోత్సవ వక్తృత్వ పోటీలు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఈనెల 24వ తేదీ జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం, మహిళ వైద్యుల విభాగం ఆధ్వర్యంలో 24వ తేదీ శుక్రవారం ఉదయం 10:00 నుండి రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఏడు, ఎనిమిది,తొమ్మిది,పది తరగతులలో చదివే బాలికల కోసం ఆంగ్లంలో "డిగ్నిటీ ఆఫ్ గర్ల్స్"తెలుగులో "బాలికల గౌరవం"అనే అంశం పై వక్తృత పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ అధ్యక్షురాలుడాక్టర్ నెరవాటి అరుణకుమారి తెలిపారు.సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలు, వాటిని ఎలా తొలగించాలి, బాలికల విద్య, వారి హక్కులు కాపాడాల్సిన ఆవశ్యకతపై అవగాహన పెంచే దిశగా ఈ పోటీలు జరుగుతాయి.తెలుగు, ఆంగ్ల భాషలలో వేరువేరుగా ఈ పోటీలు ఉంటాయని. ఒక విద్యార్థి ఒక భాషలో మాత్రమే పాల్గొనవలసి ఉంటుంది. రెండు భాషలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు రెండు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం అందజేయబడుతుందన్నారు.

## మూగ జీవాలకు ఉచితంగా వైద్య చికిత్సలు



గూడూరులో మూగ జీవాలకు వైద్యం చేస్తున్న డాక్టర్ శివకుమార్

**గూడూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మూగజీవాలకు ఉచితంగా వైద్య చికిత్సలను అందించే కార్యక్రమాన్ని చేపట్టిందని పశు వైద్యాధికారి శివకుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని పశు వైద్యశాలలో సోమవారం మూగజీవాలకు ఆయన చికిత్సలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాస ప్రభుత్వం మండల వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలను ఈ నెల 20 నుంచి 30 తేదీ వరకు నిర్వహిస్తుందన్నారు. కలుషితమైన నీటిని తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. అందుకు గాను పశువులకు నట్టల నివారణ మందులతో పాటు విటమిన్' ఏ 'టీకాలను అందిస్తున్నామన్నారు. గొర్రెలు, మేకలకు డి ఫార్మింగ్ చికిత్సను అందిస్తున్నామన్నారు. అలాగే పశువుల్లో గర్భ కోశ వ్యాధులకు చికిత్స చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు వినియోగించుకొని మూగజీవాలను సంరక్షించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ వనిత, కాంపౌండర్ ధనుంజయ ఆచారి, గోపాలమిత్ర శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



మేకలకు నట్టల నివారణ మందు తాపుతున్న ఏడీ


**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** గ్రామాలలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియో గం చేసుకోవాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు వరప్రసాద్ కోరారు. సోమవారం మండలంలోని పెద్దబోధనం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పశువులకు,గొర్రెలకు, మేకలకు,ఎద్దులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు.అలాగే మండలం లోని చిన్నవంగలి గ్రామంలో వైద్యులు దీపాకుమారి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విఎల్ఓ జమాల్‌వలి,ఏహెచ్ఏలు రైతులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలు



**పాములపాడు,మేజర్‌న్యూస్ :** ప్రతి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి పశువులకు వైద్యం అందించనున్నట్లు పశు వైద్యాధికారి అనిల్ తెలిపారు. పాములపాడులో సోమవారం పశు వైద్యాధికారి అనిల్ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు కార్యక్రమం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాలు ఈనెల 31 వరకు ప్రతి గ్రామ పంచాయితీలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలకునట్టల నివారణ మందు తాగించినట్లు చెప్పారు. ఎదకు రాని ఆరోగ్యం సరిగ్గా లేని పశువులకు, గర్భకోశ వ్యాధులకు వైద్యం చేసినట్లు తెలిపారు. బాహ్య, పరాన్న జీవులను నిర్మూలనకు వైద్యం చేయడము జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్లు స్వాతి, కవిత, నాగేశ్వరరావు, జయమ్మ, మున్వర్ భాష, రైతులు పాల్గొన్నారు.

## గోవర్ధనగిరి లో భూరీ సర్వే ప్రారంభం



**వెల్దుర్తి , మేజర్ న్యూస్:** మండలంలో 18 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఇందులో గత వైసిపి ప్రభుత్వంలో 12 రెవెన్యూ గ్రామాలలో భూరీ సర్వే పూర్తి అయ్యిందని మండల సర్వేయర్ హేమంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఏపీ రీసర్వే ప్రాజెక్టు పేరుతో మండల పరిధిలోని గోవర్ధనగిరి రెవిన్యూ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో సోమవారం రీ సర్వేను మండల సర్వేయర్ హేమంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విలేజ్ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికా రులు, రైతులు పాల్గొని గోవర్ధనగిరి సర్వేనెంబర్ 1 నుండి పాల్గొని రెండవ టీము చర్ల కొత్తూరు గ్రామ పొలిమేర నుండి పూజ చేసి రీ సర్వేను ప్రారంభించారు. విలేజ్ సర్వేయర్లు నాగర్జున, బిందు, నవీన్, నాయక్ ,ఉష, గ్రామ రెవెన్యూ అధికారులు ఉమ్మన్న, జయేంద్ర రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత గోరంట్ల జట్టు విన్నర్‌గా విజయం

**వెల్దుర్తి గట్టి లెవెన్ రన్నర్ గా నిలిచింది..**



జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో విన్నర్ గా గోరంట్ల

**వెల్దుర్తి రూరల్ ,మేజర్ న్యూస్:** కీ.,,శే తెలుగు గంగ స్మారకార్థం ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి సూపర్ 8 క్రికెట్ టోర్నమెంట్ను ఈనెల 16వ తేదీన ప్రారంభం కావడంతో ఈ టోర్నీకి దాదాపు 35 జట్ల దాక పాల్గొన్నట్లు ఆర్గనైజర్స్ తెలిపారు. 20వ తారీకున సోమవారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్ పోటీల్లో కర్నూలు జిల్లా, కోడుమూరు మండలం, గోరంట్ల గ్రామానికి చెందిన టీం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొని 60 పరుగులు చేసి విన్నర్ గా నిలిచి 20,116 రూపాయలను గెలుచుకుంది. తరువాత బ్యాటింగ్ కు దిగిన వెల్దుర్తి గట్టి లెవెన్ జట్టు 48 పరుగులు చేసి రన్నర్ గా నిలిచి 10,116 రూపాయలను గెలుచుకుంది. మొదటి బహుమతిని క్రీ:శే తెలుగు గంగ ఫ్రెండ్స్ పదవ తరగతి చదువుకున్న సురేష్ లెవెన్ జట్టు వారు సురేష్, వడ్డే శ్రీనివాసులు (ఆరు),ఎరుకలి నాగేష్ ,వడ్లసూరి, మధు, అందించారు రెండవ బహుమతిని కూడా వారే అందించారు.

## అవినీతి రహిత రిజిస్ట్రార్ కార్యాలయం చేస్తా

**- ప్రక్షాళనతో రాష్ట్రం ఆదోని వైపు చూడాలి**

**- లంచం అడిగితే ఫిర్యాదు చేయాలి- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి**



సబ్ రిజిష్టర్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని సబ్ రిజిష్టర్ కార్యాలయాన్ని లంచం లేని కార్యాలయంగా తీర్చిదిద్ది రాష్ట్రం ఆదోనివైపు చూసేలా చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన ఆకస్మీకంగా సబ్ రిజిష్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలోని అధికారులతోను, డాక్యుమెంట్ రైటర్లతోను వారి ఇబ్బందులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. గత కొంత కాలంగా సబ్ రిజిష్టర్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాల నియంత్రణకై తొలి అడుగు వేశామన్నారు. ఇందులోభాగంగా, లంచం లేని సబ్ రిజిష్టర్ కార్యాలయంగా తీర్చిదిద్ది రాష్ట్రమంతాట ఆదోని వైపు చూసేలా చేయడమే తన ధ్యేయమన్నారు. ఎవరైనా తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు డాక్యుమెంట్ రైటర్లు లంచం అడిగితే తమకుగాని, అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేసి అవినీతి పరులపై భరతం పట్టేందుకు ప్రజలు సన్నద్ధం కావాలన్నారు. కార్యాలయంలో సిబ్బంది కొరత, ప్రైవేట్ సిబ్బంది ప్రక్రియపై కూడ ఆరా తీశానన్నారు. సిబ్బంది, ప్రైవేట్ సిబ్బందితో పనులు చేస్తున్నందుకే తప్పులు జరుగుతున్నాయన్న సంకేతాలు వచ్చాయన్నారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. పత్రాలు వ్రాసే రైటర్లు రిజిస్ట్రేషన్ పత్రాలకు వారి ఆధార్ కార్డు, లైసెన్స్ సంతకాలతో డాక్యుమెంట్లతో జత పరచాలన్నారు. అప్పటికే తప్పులు జరిగితే అందుకు వారు కూడ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

**స్టాంపులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు :** లైసెన్సు వెండర్లు పత్రాలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చాయని ఎమ్మెల్యే అన్నారు. ఇకమీద ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలతోపాటు లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. నేరుగా వారి దుకాణాలను సందర్శించి పత్రాల విక్రయాలపై వివరణ అడిగారు. ప్రజలను ఇబ్బంది పెట్టే పనులను ఎవ్వరు చేయకూడదని హెచ్చరించారు.

**రైటర్లు తస్మాత్ జాగ్రత్త :** ప్రజలతో ఇష్టానుసారంగా రిజిస్ట్రేషన్లకు బేరసారాలు చేస్తే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. కాయ కష్టం చేసి సంపాదించుకొన్న కొద్దో గొప్పో ఆస్తిని కొనుగోలు చేసిన ప్రజలను హింసించరాదని పేర్కొన్నారు.

**మార్పుకు నాంది రిజిష్టర్‌కార్యాలయం :** గత ప్రభుత్వంలో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టేందుకు సబ్ రిజిష్టర్ కార్యాలయం నుండి నాంది వేశామన్నారు. తొలి దశగా కార్యాలయ సందర్శన, లంచం నివారణపై ప్రజలకు సందేశం మరోసారి మరికొన్ని సమస్యలతో ప్రజల వద్దకు వచ్చి మార్పును తీసుకొని రావడం ఖాయమని హితవు చేశారు. మార్పుతో రాష్ట్రం ఆదోనివైపు చూడడం ఖాయమని ఎమ్మెల్యే పార్థసారధి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

**పాత్రికేయ ప్రశ్నలకు మాట దాటేసిన ఎమ్మెల్యే :** కూటమి ప్రభుత్వం ఏడు నెలల అధికారంలోనే భారీ ఎత్తున రెండు అక్రమ రిజిస్ట్రేషన్లపై మీ స్పందన ఏమిటని పాత్రికేయులు ప్రశ్నించడంతో సరైన సమాధానం చెప్పకుండా మాట దాట వేశారు. దీంతో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ల వెనుక నేతల హస్తం కూడ ఉందన్న అనుమానం ప్రజల్లో మరింత బలాన్ని చేకూరుస్తుంది.

## రాష్ట్ర రాజధానిపై నోరు మెదపని రాయలసీమ ప్రజాప్రతినిధులు

**..డాక్టర్ కుంచం : వెంకటసుబ్బారెడ్డి**




**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మూడు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చిన కేంద్ర హెూం శాఖా మంత్రి కోస్తాంధ్రా అభివృద్ధికి వేల కోట్ల ప్యాకేజిలు ప్రకటించి, అమరావతి నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.27,000లకోట్లు, వైజాగ్ స్టీల్ ప్లాంటుకు రూ.11,440 కోట్లు ప్రకటిస్తే రాయలసీమ అభివృద్ధికి ఏమిచ్చారని ప్రశ్నించలేని రాయలసీమ అధికార టిడిపికి చెందిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలకు రాయలసీమ రాష్ట్ర సమితి తరుపున గాజులు పంపిస్తానని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు డా.కుంచం వెంకటసుబ్బారెడ్డి హెచ్చరించారు. ఆయన ప్రొద్దుటూరు నుండి హైదరాబాదుకు వెళ్తూ ఆదివారం బాగలమర్రిలోని రాయల్ కేఫ్ విలేఖరులతో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర హెూం శాఖా మంత్రి అమిత్ కోస్తాంద్రా అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తుంటే రాయలసీమ అభివృద్ధికి నిధులు ఎందుకు కేటాయించలేదని రాయలసీమకు చెందిన ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడుతో పాటు ఎమ్యేల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎందుకు ప్రశ్నించడంలేదనిఆయన నిలదీశారు. శ్రీబాగ్ ఓడంబడికలో ముఖ్యమైన అంశం కర్నూలులో రాష్ట్ర రాజధాని లేక హై కోర్టు నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదో రాయలసీమ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. వైఎస్సార్ జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరి నిర్మాణానికి ఇప్పటి వరకు 3 సార్లు భూమి పూజ చేశారని నిర్మాణం ఎందుకు చేపట్టలేదో తెలపాలన్నారు. కోస్తాంధ్రాను అభివృద్ధి పరిస్తే, రాయలసీమ కరువు కాటకాలతో, ఆకలి చావులతో, ఆత్మ హత్యలతో భవిష్యత్తులో క్షుద్ర సీమగా, మమ్మీ సీమగా మార్చి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుకీర్తిసాధిస్తాయనిఆయన ఆరోపించారు. రాయలసీమ ఉనికి కాపాడుకునే సమయం ఆసన్నమైందని అందుకే ఫిబ్రవరి నెల 27వ తేదిన తిరుపతి నగరంలోని చైతన్యపురం ఆటోనగర్ వద్ద ఉన్న ఆర్సీఆర్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో "రాయలసీమ పోలికేక" పేరుతో కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, ప్రకాశం, రాయ వేలూరు, కృష్ణగిరి, బళ్ళారి, రాయచూరు, చిత్రదుర్గ, కోలార్ 12 జిల్లాలతో కలిపి ప్రత్యేక రాయలసీమ సాధనకు బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని. రాయలసీమ ప్రాంత ప్రజలందరూ పాల్గొనాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు డా.కుంచంవెంకటసుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.

## ఆప్టా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్(ఆప్టా)2025 డైరీ, క్యాలెండర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి సమాజలలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమన్నారు. తల్లిదండ్రుల తర్వాత గురువులదే ఉన్నతస్థానమన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్టా నాయకులు కాకిప్రకాష్‌రావు, రాజసాగర్, మధుసూధన్‌రెడ్డి, సేవాలాల్‌నాయక్, మహమ్మద్‌రఫి, మహబూబ్‌బాష పాల్గొన్నారు.



సూర్య



# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

■ కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ అన్నారు. నగరంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 78 ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో కొన్ని ఫిర్యాదులు.

- బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని రూ. 1.80లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలు ఎల్‌బీఎస్‌నగర్‌కు చెందిన వీరఅరుణ్‌కుమార్ ఫిర్యాదు చేశారు.
- 30గొర్రెలు దొంగతనం చేసిన బాలు, నాగరాజు, దుబ్బరామక్రిష్ణలపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని పోలకల్లు గ్రామానికి చెందిన పలుదొడ్డి జమ్మన్న ఫిర్యాదు చేశారు.
- నాకు తెలియకుండానే నా పేరు మీద రూ.1లక్ష గొర్రెల లోను తీసుకొని బ్యాంకులో పనిచేసే చంద్ర, చాంద్‌బాషలు కలిపి మోసం చేశారని దేవనకొండ మండలాం బండగట్టు గ్రామానికి చెందిన అరుణమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. లీగల అడ్వైజర్ మల్లికార్జునరావు, సీఐ శివశంకర్ పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పీ

# బాల్య వివాహాల నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయండి



మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :బాల్య వివాహాలు నిరోధానికి గ్రామ, మండల స్థాయిలో బాల్య వివాహాల నిషేధిత పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటై ప్రజల్లో బాల్య వివాహాల నిరోధంపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా బాల్య వివాహాల నిరోధక చట్ట అమలుపై క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, డీఆర్వో రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టంలోని ప్రభుత్వ జిఓలోని 31,.39లో ఉన్న అంశాలను చదివి బాల్య వివాహాల నిరోధకానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామం, మండల స్థాయిలో బాఆలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసుకోవాల్సిన చర్యలపై వివరించాలన్నారు. బాల్య వివాహాల నిషేధిత చట్టాన్ని అతిక్రమిస్తే రెండు సంవత్సరాల జైలుశిక్షతో పాటు లక్ష రూపాయలు జరిమానా విధించే అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకుని రావాలన్నారు. సచివాలయ మహిళా పోలీస్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, స్వయం సంఘ బృందాలు, పాఠశాలలు, కళాశాలలు సిబ్బంది చురుకుగా పనిచేసి బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టానికి పోలీస్ యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని అడిషనల్ ఎస్పీ యుగంధర్‌బాబు కలెక్టర్‌కు వివరించారు.

అసంఘటిత కార్మికులు ఈ-శ్రామ్ పోర్టల్ రిజిస్ట్రేషన్ చేసుకోండి:అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు ఈ శ్రామ్ పోర్టల్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అసంఘటిత కార్మికులు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భవన కార్మికులు, వలస కార్మికులు, ఇళ్లల్లో పనిచేసేవారు, వ్యవసాయ కూలీలు, వీధి వ్యాపారస్తులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, మత్స్య కార్మికులు, ఉపాధి వేతనదారులు, తదితర కార్మికులు ఈశ్రామ్‌పోర్టల్‌లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 8మంది కార్మికులకు రూ.16లక్షలు చెల్లించడం జరిగిందన్నారు. ఇంకా 5,20,274మంది కార్మికులు రిజిష్టర్ చేసుకోవాల్సి ఉందన్నారు.

**ఎంఎస్‌ఎంఈ యూనిట్ల సర్వే పూర్తి చేయండి :**

జిల్లాలో సూక్ష్మ, చిన్నమధ్య తరహా పరిశ్రమల సంబంధించి పెండింగ్‌లో ఉన్న సర్వేను ఈనెల 31వ తేదీలోగా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లతో పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. జిల్లాలో 65వేల యూనిట్ల సర్వే పెండింగ్ ఉందని సచివాలయ సర్వే వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మండలాల వారిగా కమర్షియల్ విద్యుత్ యూనిట్లకు సంబంధించిన డేటాను పంపామని గ్రామ, వార్డు సచివాలయాల వారిగా విభజించి సర్వేలను పూర్తి చేయాలని ఎంపీడీఓ, తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

# వైసీపీ నాయకుడు అబ్దుల్ ఫైజ్ అరెస్ట్



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న డి.ఎస్.పి శ్రీనివాసులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణానికి చెందిన వైసీపీ ముస్లీం మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్‌ను సోమవారంనాడు బనగానపల్లె పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల అబ్దుల్ ఫైజ్ కుమారుడు వివాహం సందర్భంగా డ్రోన్ కెమరాలతో పెళ్లి కార్యక్రమాన్ని చిత్రీకరించడంతోపాటు సమీపంలో ఉన్న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి నివాసాన్ని కూడా చిత్రీకరిస్తున్నారని టీడీపీ చెందిన విష్ణు , నరసింహ ఇరువురు ఫైజ్ ఇంటి వద్దకు వచ్చి ప్రశ్నించగా వారిని కులం పేరుతో దూషించి హత్యాయత్నానికి పాల్పడ్డారని అబ్దుల్ ఫైజ్ పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి 307 అత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని డి.ఎస్.పి శ్రీనివాసులు తెలిపారు. అంతేకాక రాష్ట్ర మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఇంటిపై డ్రోన్ కెమెరాలను ఎగుర వేసినందుకు మరో కేసు కూడా నమోదు చేశామని అలాగే టీడీపీకి చెందిన వారు ఫైజ్ ఇంటిపై దాడి చేశారన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని దర్యాప్తు చేస్తున్నామని డి.ఎస్.పి తెలిపారు.

# జాతీయ డిబేట్‌లో రిడ్జ్ పాఠశాల విద్యార్థిని ప్రతిభ


విద్యార్థిని జి.ఆద్యశ్రీ

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు శివారులోని రిడ్జ్ పాఠశాలలో 4వతరగతి చదువుతున్న విద్యార్థిని జి.ఆద్యశ్రీ సాయి సంధ్య ఇండియన్ డిబేటింగ్ లీగ్, ఐఐటీ చెన్నై ఆరేటరి క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. జనవరి 26ననిర్వహించే పోటీలకు ఎంపికైనటు పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్‌కమల్ తెలిపారు. పాఠశాల సీఈవో గోపినాథ్, కో-సీఈవో సౌమ్యగోపినాథ్ విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

# డిఎస్పీగా హేమలత బాధ్యతలు


మాట్లాడుతున్న డిఎస్పీ హేమలత

**ఆదోని, మేజర్ న్యూస్** : ఆదోని నూతన డిఎస్పీగా హేమలత సోమవారం బాధ్యతలను స్వీకరించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను 2017 బి.టెక్ పూర్తి చేసుకొని 2022లో సివిల్ గ్రూపు మొదటి అటామ్ట్ చేయగా, ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. ఆదోనిడివిజన్‌లో ఏలాంటి అసాంఘిక కలాపాలకు తావివ్వకుండా శక్తి వంఛనా లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రజలు కూడ తమకు సహకరించాలన్నారు. ప్రజలుకూడ ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదించాలన్నారు. ర్యాగింగ్, మద్యం, పేకాట, స్మగ్లింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.

# చంద్రబాబు, లోకేష్ పోరాటంతోనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గెలిచింది

**- కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి**


మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** చంద్రబాబు, లోకేష్ పోరాటంతోనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గెలిచిందని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడానికి నారా లోకేష్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. పత్తి కొండ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఎంతో అభివృద్ధి చేస్తున్నా రన్నారు. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా కూటమి ప్రభుత్వాన్ని ఏమీ చేసుకోలే దన్నారు. ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేస్తుందన్నారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు.

# పదవ రోజుకు చేరిన దేహధారుడ్య పరీక్షలు


లాంగ్‌జంప్‌లో పాల్గొన్న అభ్యర్థులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టే బుల్ ఉద్యోగాల ప్రాథ మిక రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్య ర్థులు కరూనలు ఏపీ ఎస్పీ 2వబెటాలియన్‌లో నిర్వహిస్తున్న దేహధారుడ్య పరీక్షలు కొనసాగుతున్నాయి. ఈ పరీక్షలు 10వరోజుకు చేరుకున్నాయి. సోమవారం 600మంది అభ్యర్థులు రావాల్సి ఉండగా 362మంది అభ్యర్థులు హాజరయ్యారు. అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫై చేసిన బాడీ మెజర్‌మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వారికి ఫిజికల్ ఎఫిషియన్సీ, 1600మీటర్ల పరుగు, 100మీటర్ల పరుగు, లాంగ్‌జంప్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 248మంది అభ్యర్థులు అర్హత సాధించారు. హోంగార్డు కమాండెంట్ మహేష్‌కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి.హుసేన్‌పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ క్రిష్ణమోహన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిర్యాదులు పునరావృతం కాకూడదు

**- నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు**



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం నగర పాలకలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం లో వచ్చే ఫిర్యాదు లు పునరావృతం కాకూడదని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి 18అర్జీలు వచ్చాయి. రాధ,రేణుక కాలనీల్లో మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు శ్రావణ్ కుమార్, మహేష్ వినతి అందించారు. మామిదాలపాడు నెహ్రూన గర్‌లో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసి ప్రదీప్ కోరారు. అశోక్‌కనగర్ శ్రీక్రిష్ణకాలనీ పార్కులో మోటారు మరమ్మతులు చేపట్టాలని, నడకబాట నిర్మించాలని స్థానికులు కోరారు. సమస్యలు విన్న కమిషనర్ పరిష్కారానికి చర్లయు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి.క్రిష్ణ, మేనేజ ర్ చిన్నరాముడు, ఆరోగ్య అధికారి విశ్వేశ్వరరెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటీప్లానర్ ప్రదీప్‌కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యానారాయణ, టీపీఆర్‌వో వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య పాల్గొన్నారు.